Title code: AP TEL16425.

ప్రతి అక్షరం ప్రజాహితం

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్: అనంతపురం గురువారం 02-5-2024 సంపుటి :1 సంచిక :246 పేజీలు : 4 వెల : 5-00

## ఆఫ్‌లైన్‌లోనే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష: టీఎస్‌పీఎస్సీ




## మహాత్మాగాంధీ కోరికను ప్రజలు నెరవేర్చనున్నారు రాజ్‌నాథ్ సింగ్




# బాబు మేనిఫెస్టో పెద్ద మోసం

## చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలు గోవింద. జగన్

మేనిఫెస్టోలో కనీసం మోదీ ఫోటో లేదు

- ప్రధానినే మోసం చేయడంలో దిట్ట

-తోడేళ్ల గుంపు మాటలు నమ్మొద్దు




**పాయకరావుపేట – ఆంధ్రప్రగతి**
మీరు వేసే ఓటు పేదల భవిష్యత్ నిర్ణయిస్తుందని, అందుకే అందరూ ఆలోచించి ఓటు వేయండని సూచించారు సీఎం జగన్.ఎపిలోని అనకాపల్లి జిల్లాలోని పాయకరావు పేటలో నేడు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటు వేస్తే మళ్లీ మోసపోవ డమేనన్నారు. విలువలకు, విశ్వసనీయతకు ఓటు వేయడానికి మీరంతా సిద్ధమా అని ప్రశ్నించారు. అవ్వ, తాతలకు ఇంటి వద్దనే పెన్షన్ అందించడం విప్లవం.. అవునా..? కాదా అని ప్రశ్నించారు. 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని

- మిగతా 2లో పేజిలో



## జగన్‌పై పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో విమర్శలు

అనకాపల్లి జిల్లా: **ఆంధ్రప్రగతి**
ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.సీఎం జగన్ నయవంచకుడు, గుండా, దోపిడి దారుడు అని తీవ్రస్థాయిలో విమర్శించారు. అతని నుంచి కాపాడేందుకు మీ గొంతుకై వచ్చానని స్పష్టం చేశారు.

తాను ముఖ్యమంత్రిని అవుతానో లేదో కాలం నిర్ణయిస్తుందని వివరించారు. ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విజయ్ కుమార్, సీఎం రమేష్‌ను గెలిపించాలని కోరారు.ఏపీలో తమ ప్రభుత్వం ఏర్పడితే మెగా డీఎస్సీ వేస్తామని పవన్ కల్యాణ్ హామీనిచ్చారు. ఉత్తరాంధ్రాకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్ ఏర్పాటు చేస్తామని వివరించారు.

'జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలయితే హైకోర్టులో తప్పితే మరెక్కడ మాట్లాడడానికి వీలు లేదు. జగన్‌కి, కన్నబాబుకు ఓటేస్తే.. మీ ఆస్తులు,

- మిగతా 2లో పేజిలో

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే రెండో సంతకం

### చంద్రబాబు



చీరాల:**ఆంధ్రప్రగతి**రాష్ట్రాన్ని మాఫియాల రాజ్యంగా మార్చేశారని వైకాపా ప్రభుత్వంపై తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఇష్టానుసారం జే బ్రాండ్లు పెట్టి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని, 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తంచేశారు.దుర్మార్గ పాలనను తుదముట్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడు కుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు."రాష్ట్రాన్ని జగన్ నియంతలా పాలించాలనుకున్నారు. విధ్వంసం చేయడమే ఆయన స్వభావం.

అప్పులు వచ్చే పరిస్థితి లేదు.. ఆదాయం తగ్గింది. జీతాలు ఇవ్వలేరు. భవన నిర్మాణ కార్మికులు పని దొరక్క ఆత్మహత్యలు చేసుకున్నారు. టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారు. స్కూళ్లకు రంగులు వేస్తే.. పిల్లలకు చదువు వస్తుందా? రూ.పది ఇచ్చి రూ.వంద దోచేస్తుంటే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందా? ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చి.. ఆస్తులను బలవంతంగా రాసుకున్నారు. ప్రజల భూములపై జగన్ పెత్తనం ఏంటి? ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రంపైనే రెండో సంతకం చేస్తా.

## నా ప్రాణం ఉన్నంత వరకు

# తెలంగాణకు అన్యాయం జరగనివ్వను



హైదరాబాద్ **ఆంధ్రప్రగతి** తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా అని కేసీఆర్ తేల్చిచెప్పారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్లో కేసీఆర్ ప్రసంగించారు. ఈ దేశంలో నరేంద్ర మోదీ ఏమన్న పని చేసిండా..? అంటే ఏం లేదు. రూ. 15 లక్షలు ఇస్తామన్నాడు.. వచ్చాయా%ా%? బేటీ పడావో బేటీ బచావో, అమృత్ కాల్, మన్ను కాల్.. మషానం కాల్ అన్ని నినాదలే తప్ప ఏ ఒక్క పని జరగలేదు. నరేంద్ర మోడీ గోదావరిని ఎత్తుకుని పోతా అంటే సీఎం నోరు మూసుకుని ఉన్నాడు. ఇప్పటికే కృష్ణా నదిని కేఆర్ఎంబీకి అప్పజెప్పారు. ఇవాళ ఖమ్మం పట్టంలో మురికి నీళ్లు వస్తున్నాయి.మహబూబాబాద్ నియోజకవర్గంలో డోర్నకల్, నర్సంపేటలో భయంకరంగా మంచినీళ్ల సమస్య వస్తుంది. ఎనిమిదేండ్ల పాటు మంచిగా ఉన్న కరెంట్ ఎక్కడ..? భగీరథ ఎక్కడ పోయిందని ఆలోచించాలి. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను గౌరవించలేదు. కానీ బీఆర్ఎస్ హయాంలో బంజారా భవన్, సేవాలాల్ భవన్ కట్టుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు పెట్టుకున్నాం. గిరిజన తండాలన్నీ జీపీలు చేశాం. కాబట్టి గిరిజన బిడ్డలు మీ యొక్క ప్రతాపం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చూపించాలి అని కేసీఆర్ కోరారు.



## బీజేపీ ఫేక్ వీడియోలు

### హరీశ్ రావు గరం గరం

సిద్దిపేట **ఆంధ్రప్రగతి**
బీఆఆర్ఎస్ పార్టీపై బీజేపీ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. సిద్దిపేట పట్టణంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .గతంలో దుబ్బాక నుంచి ఫేక్ వీడియోలు చేసి ప్రజలపై వదిలిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ చేసే అబద్ధాలు, గోబెల్స్ వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌పై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. రేపు పోలీసు స్టేషన్‌లో కేసు పెడతామని స్పష్టం చేశారు. ఇక.. వెంకట్రామిరెడ్డికి జనంఅడుగు అడుగునా నీరాజనం పలుకుతున్నారు. కేసీఆర్ కోరిక మేరకు వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. వెంకట్రా మిరెడ్డి మచ్చలేని

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి



# బాబు మేనిఫెస్టో పెద్ద మోసం

(మొదటి పేజి (తరువాయి)

తెలిపారు. అందుకే చంద్రబాబుకు మన మీద పిచ్చి కోపం వస్తుందని తెలిపారు. పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం, డిజిటల్ బోధన, 93శాతం పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ కల్పించామని తెలిపారు. అమ్మఒడి పథకం ఎప్పుడైనా ఇచ్చారా..? రైతు భరోసా ఎప్పుడైనా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. రైతన్నలకు పగటిపూట 9గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ కల్పించామన్నారు. 59నెలల మీ జగన్ పాలనలోనే ఇవన్ని విప్లవాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతీ పేదకు అండగా నిలుస్తూ.. పేదవాడు అప్పుల పాలు కావద్దని ఆరోగ్య శ్రీని విస్తరించామని తెలిపారు.

చంద్రబాబు మోసం.. ఆయనే మేనిఫోస్టో కూడా మోసమే

%చంద్రబాబు నాయుడి మేనిఫెస్టో మాయలు, మోసాలతో నిండి ఉంటాయని 2014 మేనిఫెస్టో రుజువు చేసింది. ఆయన విశ్వసనీయతను, సాధ్యం కాని హామీలను బీజేపీ కూడా అనుమానిస్తున్నదనడానికి తాజా ఉదాహరణ మేనిఫెస్టోలో కనిపించిందన్నారు.. ఏమైందో తెలుసా ? పైనుంచి బీజేపీ ఫోన్ చేసి అయ్యా.. నీ ఫోటో మాత్రమే పెట్టుకో.. మోదీ ఫోటో మాత్రం పెట్టొద్దు.. మేం ఒప్పుకోం అన్నారు. కూటమిలో ముగ్గురు ఉండి ఆ ముగ్గురి ఫోటోలు కూడా పెట్టుకునే పరిస్థితి లేదంటే చంద్రబాబు నాయుడు ప్రజల్ని మోసం చేయడానికి ఏ స్థాయిలో బరితెగించాడో అర్థమవుతున్నది అని జగన్ దుయ్యబట్టారు.

బాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలకు మంగళమే..

వైసీపీకి ఓట్లు- వేస్తే పథకాలు యథాతథంగా కొనసాగుతాయని, అదే చంద్రబాబుకు ఓటు- వేస్తే పథకాలు మాయమవుతాయని ప్రజలను హెచ్చరించారు. అధికారం పేరుతో గతంలో ప్రజా సొమ్మును దోచుకొని, దాచుకున్న వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. రాష్ట్రంలో మీ బిడ్డ జగన్ అధికారంలోకి రాగానే దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటరీ వ్యవస్థ తీసుకు వచ్చి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకువచ్చినది తన ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నది పేదవాడి తలరాతను భవిష్యత్తును మార్చేవన్నారు. ప్రజలకు మాట ఇస్తే పనిచేసే నాయకుడికి ఓటు- వేయాలని పిలుపునిచ్చారు. నాయకులు అంటే ప్రజల్లో నమ్మకం ఉండాలన్నారు. ఎన్నికల్లో తాను ఒక్కడే ఒకవైపు, తోడేళ్ల గుంపు మరోవైపు ఎన్నికల్లో బరిలో నిలిచాయని ధ్వజమెత్తారు. ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేయలేదని ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలను మాయ చేసేలా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. గతంలో ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, బ్యాంకుల్లో బంగారం మాఫీ ఇలా మరెన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. పథకాలు యథా తథంగా కొనసాగాలంటే వైసీపీని గెలిపించుకోవాలని, అది మీ చేతుల్లోనే ఉందని ఓటర్లకు తేల్చి చెప్పారు.

ఉచిత విద్యుత్ అంటే ఎలా ఇస్తారు, ఇక విద్యుత్ తీగల మీద దుస్తులు ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఇదే చంద్రబాబు విమర్శించారని, కానీ వైయస్సార్ హయాంలో రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి రైతులకు రూపాయి కరెంట్ బిల్లు కట్టకుండా చేశారని చెప్పారు. తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా మీ బిడ్డ జగనన్న అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్తు నిరంతరంగా 9 గంటలు ఇచ్చింది మీ జగన్ కాదా అని ప్రజలను అడిగారు. రైతుల కోసం వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు నిర్మించి సకాలంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, భరోసా పేరుతో పెట్టుబడి నగదు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించింది వైసీపీ ప్రభుత్వం కాదా అన్నారు. చంద్రబాబు హయాంలో రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేక రైతులకు సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందక ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు.

## జగన్‌పై పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో విమర్శలు

(మొదటి పేజి (తరువాయి)

మీ ఇల్లు గాల్లో దీపం లాంటి పరిస్థితి ఎదుర్కొంటుంది. శాంతి భద్రతల విషయంలో తేడా రానీయబోము అని' పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.'ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడిగితే జగన్‌కు అవకాశం ఇచ్చారు. ఈ సారి మీ భవిష్యత్తు నిర్ణయించుకోవడానికి ఛాన్స్ తీసుకోండి. వైసీపీ ఎమ్మెల్యే కన్నబాబు భూములు దోచేస్తున్నాడు.

కన్నబాబు లేఔట్ల కోసం చుట్టుపక్కల ఉన్న భూములను కబ్జా చేస్తున్నాడు. 22 ఏలో ఉన్న భూములు తన పేరు మీద మార్చుకుంటున్నాడు. సింహాచలం ఆలయ భూమి ఆక్రమించుకొని, నిర్మాణం చేసే దిక్కులేదు.

కన్నబాబు లాంటి వారు ఉంటే, న్యాయం జరగదు. నేను బాధ్యతగా ఉంటా. ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి బాధ్యతగా ఉంచే బాధ్యత నాది. మీ సమస్యలను తీరుస్తా అని' పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు.

## బీజేపీ ఫేక్ వీడియోలు. హరీశ్ రావు గరం గరం

(మొదటి పేజి (తరువాయి)

మనిషి, తెల్ల పేపరు లాంటి వ్యక్తి అని కొనియాడారు. అందరు ఆస్తులు సంపదించుకోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెడుతమంటున్నాడని పేర్కొన్నారు. అందరిలాగా డబ్బుకు విలువ ఇవ్వకుండా కేవలం ప్రజలకు సేవ చేయడానికి వచ్చారన్నారు. ఇలాంటి మంచి మనసున్న మారాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

## ఆఫ్‌లైన్‌లోనే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష: టీఎస్‌పీఎస్సీ

హైదరాబాద్: గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఓఎంఆర్ విధానంలోనే పరీక్ష ఉంటుందని వెల్లడించింది.గ్రూప్-1కోసం దాదాపు నాలుగు లక్షల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మార్చి 23 నుంచి 27 వరకు సవరణకు టీఎస్‌పీఎస్సీ అవకాశం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21నుంచి నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే రెండో సంతకం

(మొదటి పేజి (తరువాయి)

చంద్రన్న బీమా అమలు చేస్తాంమళ్లీ చంద్రన్న బీమా అమలుచేస్తాం. సహజంగా మారణిస్తే రూ.5 లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షల బీమా కుటుంబానికి అందజేస్తాం. ప్రతీ కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పిస్తాం. అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు జారీ చేస్తాం. మండల కేంద్రాల్లో జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుచేసి బీపీ, షుగర్ ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేస్తాం.ం

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



హైదరాబాద్: భారాస నేత, మాజీమంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డితో కలిసి గాంధీభవన్‌కు వచ్చిన ఆయన.కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో పార్టీలో చేరారు. ఇంద్రకరణ్‌రెడ్డికి పార్టీ కండువా కప్పిన దీపాదాస్ మున్షీ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. గాంధీభవన్‌కు వచ్చే ముందు భారాస పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను కేసీఆర్‌కు పంపించారు.

## మహాత్మాగాంధీ కోరికను ప్రజలు నెరవేర్చనున్నారు

### రాజ్‌నాథ్ సింగ్



దిల్లీ: దేశ ప్రజలు మహాత్మాగాంధీ ఆశయాన్ని నెరవేర్చి, ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దేశ రాజకీయాల నుంచి తుడిచిపెడతారని భాజపా నేత, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం అన్నారు .ఈశాన్య దిల్లీ నియోజకవర్గ భాజపా అభ్యర్థి మనోజ్ తివారీ నామినేషన్‌కు ఆయన హాజరయ్యారు. తివారీ నామినేషన్‌కు మద్దతుగా వచ్చిన జనాన్ని ఉద్దేశిస్తూ రక్షణమంత్రి ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజలు మనోజ్ తివారీని మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.భారత్ ప్రపంచం లోనే బలమైన దేశంగా ఎదగాలన్న మహాత్మా గాంధీ కోరికను ప్రజలు నెరవేర్చబోతున్నారని అన్నారు. "ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే బలమైన దేశంగా మారింది. ప్రపంచదేశాలతో సన్నిహిత సంబంధాలను కలిగిఉంది. మనం అంతర్జాతీయ వేదికల నుంచి మాట్లాడుతు న్నప్పుడు ప్రపంచం మొత్తం శ్రద్ధగా వింటుంది.

అలాగే మహాత్మా గాంధీకి మరో కోరిక కూడా ఉండేది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్‌ను రద్దు చేయాలన్నదే ఆ కోరిక. ఆయన కోరికను దేశ ప్రజలు నేడు తీర్చనున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ రాజకీయాల నుంచి తుడుచుపెట్టుకుపోతుంది" అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు.లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీలోని మొత్తం 7 లోక్‌సభ స్థానాలను గెలుచుకొని క్లీన్‌స్వీప్ చేసేందుకు భాజపా కృషి చేస్తోంది.

## గాజు గ్లాసు గుర్తును ఇతరులకు కేటాయించొద్దు

### ఈసీకి కూటమి విజ్ఞప్తి



అమరావతి: గాజు గ్లాసు గుర్తుతో ప్రభావితం అయ్యే 13 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ గుర్తును జనసేనకు రిజర్వు చేయాలని కూటమి నేతలు మారోమారు ఈసీని కోరారు .జనసేన పార్టీ ఎన్నికల చిహ్నం గుర్తుపై కోర్టు ఆదేశాలు ఇచ్చిందని, కోర్టు ఉత్తర్వులను ఎన్నికల కమిషన్ తప్పుగా అర్థం చేసుకుందని తెదేపా నేత వర్ల రామయ్య అన్నారు. జనసేన పోటీ చేసే పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలకూ గ్లాసు గుర్తు ఇతరులకు కేటాయించేందుకు వీల్లేదని అన్నారు.పార్లమెంట్ స్థానంలో జనసేన అభ్యర్థి లేకపోయినా ఆ పరిధిలోని అసెంబ్లీకి జనసేన పోటీ చేస్తే మిగతా చోట్ల గ్లాసు గుర్తు ఇతరులకు కేటాయించొద్దని కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. ఒక అసెంబ్లీ స్థానంలో జనసేన పోటీ చేసినా, మిగిలిన ఆరు అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానానికి ఇతరులెవరికీ గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదన్నదే కోర్టు ఉద్దేశమని తెలిపారు. దీన్ని ఎన్నికల కమిషన్ తప్పుగా అర్థం చేసుకొని, జనసేన పోటీ చేయని స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తు ఇస్తామని చెబుతోందని అన్నారు. ఉత్తర్వులను ఎన్నికల కమిషన్ సరిగా అర్థం చేసుకోకపోవడం వల్ల తాము మళ్లీ కోర్టు మెట్లు ఎక్కాల్సి వస్తోందని వర్ల రామయ్య తెలిపారు.

## అది దేవెగౌడ ప్లానే.. సీఎం సిద్ధరామయ్య

యాద్‌గిర్: మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డారన్న ఆరోపణల వేళ హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు పారిపోవడం కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తోంది.లోక్‌సభ ఎన్నికల వేళ ఈ వ్యవహారంపై అధికార, విపక్షాల నేతల పరస్పర నిందారోపణలు దుమారం రేపుతున్నాయి. ప్రజ్వల్ తప్పించుకొని విదేశాలకు వెళ్లేలా మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్‌డీ దేవెగౌడ ప్లాన్ చేశారని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆరోపించారు. 'ప్రజ్వల్ విదేశాలకు వెళ్లేందుకు పాస్‌పోర్టు, వీసా ఎవరు ఇచ్చారు? అలా చేసింది కేంద్ర ప్రభుత్వమే. కేంద్రానికి తెలియకుండా వెళ్లగలరా? ఇదంతా మాజీ ప్రధాని దేవెగౌడ ప్లాన్" అని మీడియా ప్రతినిధులతో అన్నారు. ప్రజ్వల్ తప్పించుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వమే అనుమతించిందంటూ భాజపా చేసిన ఆరోపణలపై సిద్ధరామయ్య దీటుగా స్పందించారు.మాతృశక్తికి భాజపా అనుకూలమైతే.. అలాంటి అభ్యంతరకర వీడియోలు ఉన్నాయని తెలిసి ప్రజ్వల్‌కు ఎందుకు టికెట్ ఇచ్చింది? జేడీఎస్‌తో ఎందుకు పొత్తు పెట్టుకున్నారు? దీని అర్థం ఏమిటో చెప్పండి" అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ఈ వీడియోల లీకేజీ వ్యవహారంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రమేయం ఉందంటూ జేడీఎస్ నేత, మాజీ సీఎం కుమారస్వామి చేసిన ఆరోపణల్ని సీఎం కొట్టిపారేశారు. "ఈ వీడియోలు లీక్ అయ్యాయని కుమారస్వామి చెబుతున్నారు. ప్రజ్వల్ రేవణ్ణకు కార్తీక్ డ్రైవర్. తాను ఈ వీడియోలు, ఫొటోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను భాజపా నేత జి.దేవరాజే గౌడకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అంతేగానీ డీకే శివకుమార్‌కు ఇచ్చినట్లు ఎక్కడైనా చెప్పాడా? మరి అలాంటప్పుడు డీకే శివకుమార్ విడుదల చేశారని కుమారస్వామి ఎలా అంటారు?" అని మండిపడ్డారు. ఈ కేసు దర్యాప్తులో ఏం తేలుతుందో వేచి చూడాలని విలేకర్లకు సూచించారు. ఈ అంశంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతుందని, సిట్ దర్యాప్తులో తమ పార్టీ జోక్యం చేసుకోదని సీఎం చెప్పారు.ఇదిలాఉండగా, మహిళలపై ప్రజ్వల్ లైంగిక దాడికి పాల్పడినట్లు కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వ్యవహారంపై ఏడీజీపీ బీకే సింగ్ సారథ్యంలోని సిట్




అధికారుల బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఈ కేసులో కీలక నిందితులైన దేవెగౌడ తనయుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలపై కేసులు నమోదు చేసిన అధికారులు.. వారికి నోటీసులు పంపారు. ఆధారాల సేకరణలో నిమగ్నమైన సిట్ అధికారులు హాసనలోని హొళెనరసీపుర స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలితో పాటు వీడియోల్లో కనిపిస్తున్న మహిళలను గుర్తించి వారి నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

### ప్రజ్వల్ పాస్‌పోర్టు రద్దు చేయండి.. ప్రధానికి లేఖ

మరోవైపు, ఈ వ్యవహారంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మహిళలపై చేసిన దురాగతాలపై సిట్ విచారణ మొదలైందని తెలిపారు. సిటింగ్ ఎంపీగా ఉన్న ప్రజ్వల్ ఏప్రిల్ 27న దౌత్య పాస్‌పోర్టుతో విదేశాలకు పారిపోయారని సమాచారం ఉందన్నారు. పలువురు మహిళలపై నేరాలకు సంబంధించిన కేసును సిట్ దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో ఆయన పాస్‌పోర్టును రద్దు చేసేలా కేంద్ర విదేశాంగ శాఖ, హోం మంత్రిత్వ శాఖలను ఆదేశించాలని కోరారు.

దౌత్యపరమైన, పోలీస్, ఇంటర్నేషనల్ పోలీస్ ఏజెన్సీలతో సంప్రదించి ఆయన్ను కర్ణాటకకు తీసుకొచ్చేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అవసరమైన సమాచారం సిట్ ఇస్తుందని పేర్కొన్నారు.

## 130 స్కూళ్లకు బెదిరింపు మెయిల్..

### ఎన్నికల వేళ ఉగ్ర కుట్రేనా?

దిల్లీ: వందకు పైగా పాఠశాలలకు బాంబు బెదిరింపు ఇ-మెయిల్స్ రావడంతో దేశ రాజధాని ఒక్కసారిగా ఉలిక్కిపడింది. డాగ్ స్క్వాడ్ బృందాలు, పోలీసులు విస్తృత తనిఖీలతో నగరం మొత్తం భయాందోళనలకు గురైంది. చివరకు అవి నకిలీ బెదిరింపు ఇ-మెయిల్‌లని ప్రాథమికంగా నిర్ధరించడంతో నగరం ఊపిరి పీల్చుకుంది. అయితే, ఈ వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసు లు.. ఉగ్ర కోణంలోనూ దర్యాప్తు మొదలుపెట్టారు.దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలోని వందకు పైగా స్కూళ్లకు బెదిరింపు మెయిల్స్ రావడాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు.. ఉగ్రకోణం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఉగ్ర కుట్ర, బెదిరింపు వంటి నేరాలకు సంబంధించి కేసు నమోదు చేసిన దిల్లీ పోలీసు విభాగం స్పెషల్ సెల్ పోలీసులు.. పూర్తిస్థాయిలో దర్యాప్తును మొదలుపెట్టారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని.. లోతైన దర్యాప్తు అవసరమని ఓ పోలీసు ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఇ-మెయిల్‌లో ఉన్నవి అరబిక్ పదాలని.. వీటిని ఎక్కువగా ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థలే వాడతాయన్నారు. 100పైగా స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదిరింపులుబుధవారం ఉదయం దిల్లీలోని ద్వారక, చాణక్యపురి, మయూర్ విహార్, వసంత్ కుంజ్, సాకేత్ స్కూళ్లకు తొలుత ఈ బెదిరింపులు వచ్చాయి. ఆ తర్వాత రాజధానితో పాటు నోయిడాలో మొత్తంగా 130 పాఠశాలలకు ఇటువంటి ఇ-మెయిల్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే

## -మోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:
కేంద్రం లో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరించివేయడంతో పాటు, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు డి హరిప్రియ,ప్రధాన కార్యదర్శి :ఏ. రమేష్ బాబు లు అన్నారు.

బుధవారం నంద్యాల ఎల్ ఐ సీ బ్రాంచ్ ఆఫీస్ నందు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎల్ ఐసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు డి .హరిప్రియ జండా వందనం చేశారు. అనంతరం ఎల్ ఐ సీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ అంతులేని శ్రమదోపిడికి వ్యతిరేకంగా, 8 గంటల పని దినం కోసం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 1886 మే 1న వీరోచితంగా సమ్మె నిర్వహించిందని,ఈ సందర్భంగా పాలకవర్గం హింసకాండకు పాల్పడటంతో అనేక మంది కార్మికుల అసువులు బాశారని గుర్తు చేశారని, మరికొంతమంది
నాయకులను ఉరితీశారన్నారు.ఆ తర్వాత అమెరికాలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాల ఫలితంగా కార్మిక వర్గం 8 గంటల పని దినం సాధించుకున్నదన్నారు.ఈ పోరాట సందర్భాన్ని స్మరించుకుంటూ 2024 మే 1న 138 వ 'అంతర్జాతీయ కార్మిక దినాన్ని' పాటిస్తున్నామన్నారు.2024 మే డే జరుపుకుంటున్న ఈ సమయానికి, ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థాగత సంక్షోభం కొనసాగుతున్నదని 2024-25 ఆర్థిక సంవత్సరంలో కూడా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ కల్పన మరింత క్షీణించే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయని రమేష్ తెలిపారు.పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణ హోమంలో 25 వేల మంది చనిపోగా, 60 వేల మంది గాయపడ్డారు. శాంతి ఒప్పందం కనుచూపు మేరలో కనబడడం లేదన్నరు.దేశం వెలిగిపోతుందని భ్రమలు కల్పించిన పాలకుల పాలనలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయి. దేశంలో పోషకాహార లోపం ఉన్న జనాభా 16.6% గా ఉంది. ఇదే దేశ ంలో అదాని రోజుకు 1022 కోట్ల సంపాదిస్తున్నాడు. కార్పొరేట్ల సేవలో మత విద్వేషాలను రగిలించడంలో పాలకవర్గం మునిగితేలుతున్నది. 2047 నాటికి దేశంలో ఒక్క ప్రభుత్వరంగ సంస్థ కూడా ఉండరాదని నీతి ఆయోగ్ చెప్పడం పాలకుల ఆలోచనలకు అద్దం పడుతున్నది. కార్మికుల పీఎఫ్ పై వడ్డీ రేటును 8.15% కి దిగజార్చారు. కార్మిక చట్టాలను మార్చేస్తున్నారు. రాజ్యాంగానికి కొత్త భాష్యం చెబుతున్నారు. వ్యవస్థలు పాలకుల చేతిలో పనిముట్లుగా మారిపోయాయి. ప్రభుత్వ ఇన్సూరెన్స్ రంగంపై దాడి కొనసాగుతోంది. ఎల్ఐసి వాటాలను మరోసారి అమ్మేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నది. బీమా ప్రీమియంలపై జిఎస్టి తొలగించాలని, ఈ పొదుపు మొత్తాలకు ప్రత్యేక ఐటీ రిలీఫ్ ఇవ్వాలని, జనరల్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ వర్తింపజేయాలని, ఎల్ఐసి లో అత్యధిక సభ్యత్వం ఉన్న ఏఐఐఈఏ కి గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు తాజా పరిస్థితుల్లో ఎల్ ఐ సీ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు, మన హక్కులను నిలుపుకునేందుకు ధృడదీక్ష పూనాలని ఆయన పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద పోకడలకు, మతోన్మాద ధోరణలకు



వ్యతిరేకంగా నిరసన గళం ఎత్తాలన్నారు.దేశ ఐక్యతను, ప్రజల మధ్య సామరస్యాన్ని కాపాడుకోవాలని,బీమా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అందరు ఐక్యతతో రాబోయే కాలంలో పనిచేయాలని ఆయన కోరారు.ఇదే ఒక బాధ్యతాయుతమైన కార్మిక సంఘంగా మే డే అమరవీరుల సాక్షిగా మనం తీసుకోవాల్సిన ప్రతిజ్ఞ అన్నారు.దేశానికి, మనకు ప్రాణప్రదమైన రాజ్యాంగాన్ని, ప్రజల మధ్య కార్మికుల మధ్య సామరస్యాన్ని, ఐక్యతను కాపాడుకుందామన్నారు.ఆర్థిక అంతరాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రభుత్వ రంగ సంస్థలపై, కార్మికుల హక్కులపై దాడిని వ్యతిరేకిద్దామని,
ప్రభుత్వ రంగ సంస్థలుగా ఎల్ఐసి ని, సాధారణ బీమా సంస్థలను బలోపేతం చేసుకుందాం. మన సమస్యల పరిష్కారం కోసం పోరాడుదామాని,ఈ కర్తవ్యాల నిర్వహణలో, మనం నిత్యం క్రియాశీలంగా ఉండటమే చికాగో అమరవీరులకు మనం సమర్పించే అసలైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ ఏ .వెంకటరాముడు, కోశాధికారి .వీ.ఎస్.ఆర్ .శుక్ల, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం .వి . శేషగిరిరావు, ఆర్.ఎస్.ఎల్. రంగారావు తోపాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి చేరికల ఊపు.

**-టిడిపికి జై కొడుతున్న ప్రజలు**

**-టిడిపి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:
నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. నెలరోజుల క్రితం అన్ని వార్డుల మరియు మండలాల నుంచి మండల స్థాయి నేతలతో పాటు టౌన్ , గ్రామ స్థాయిలో పలువురు కీలక నేతలు, బూత్ ఇంచార్జిలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని. ఈ నేపథ్యంలో బలిజ, కాపు సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట్ నరేష్, ఈర్ల రమణ , మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని ఆధ్వర్యంలో బొమ్మల సత్రం నందు పోల్ రెడ్డి సుబ్బారెడ్డి , ప్రసాద్ , ఓబులే వెంకట ప్రసాద్ , పవన్ కుమార్ రెడ్డి , మహమ్మద్ , మహబూబ్ బాషా , కుమారి మహమ్మద్ , అలీ , మురళి , సుందరమ్మ , ఖాసిం , వలి లతోపాటు 400 మంది నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేయడం జరిగింది. వీరి వెంట రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , తులసి రెడ్డి ఉన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థిని ఎన్ఎండి ఫరూక్ ఇంటింటి ప్రచారం స్పీడు పెంచారని. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు వైసీపీ వీడి సైకిల్ ఎక్కుతున్నారన్నారు ఇలా నియోకవర్గంలోని పలు గ్రామాలలో, టౌన్ నాయకులు వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు జోరందుకుందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీలోకి చేరికల జోరు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. వైసీపీకి ఆయువుపట్టుగా ఉంటాయనుకున్న పలు గ్రామాలలో మరియు పలు వార్డులు ప్రస్తుతం టీడీపీలోకి చేరికలు పెరిగాయన్నారు . ఇక టీడీపీకి మంచి మెజార్టీ వచ్చే పలు గ్రామాలలో వైసీపీ నాయకులు చేసే ప్రయత్నాలు ఫలించకపోగా బెడిసికొడుతున్నట్లు తెలుస్తుందన్నారు . ఆయా గ్రామాలలో వార్డులలో వైసీపీ నేతల తీరుతో వచ్చే కొద్ది ఓట్లకు కూడా గడ్డు



పరిస్థితి నెలకొందని పలువురు వ్యాఖ్యాని స్తున్నార న్నారు . ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బలంగా కనిపించాల్సిన వైసీపీ శిబిరం రోజురోజుకూ నీరసపడి పోతూ వైసీపీ నేతల్లో ఉత్సాహం తగ్గిపోతోందని వార్డు స్థాయి , గ్రామస్థాయి నేతలు వ్యాఖ్యానిస్తున్నారన్నారు. దీంతో వైసీపీలో ఉండే కంటే గుర్తింపు ఉండే టీడీపీలో చేరడం మేలని గ్రామ, వార్డు నేతలు ఎన్ఎండి ఫరూక్ కు మద్దతు ప్రకటించి సైకిల్ ఎక్కుతున్నారు. అలాగే మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పూర్తి చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ కి , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు.

# జగనన్న అంటే ఓ నమ్మకం.. ఓ భరోసా...

**చంద్రబాబు అంటే ఓ మోసం... ఓ బూటకం.**

**- శిల్పా రవి రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:
వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే ప్రజల్లో ఓ నమ్మకం.. ఓ భరోసా.. ఓ విశ్వాసం.. ఓ విశ్వసనీయత అని, చంద్రబాబు అంటే ఓ మోసం.. ఓ బూటకం.. వెన్నుపోటు అని నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 15 వ వార్డులో కౌన్సిలర్ అనూష వార్డు ఇంచార్జ్ సాయిరాం రెడ్డి, లీగల్ సెల్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో జగనన్న చేపట్టిన పాలన, సంక్షేమం, అభివృద్ధి తదితర విషయాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను వారికి అందజేశారు. వార్డులో అడుగడుగునా హారతులతో, పూలమాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా ,వైసీపీ నాయకులు వైసీపీ అభ్యర్థి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి కుమారుడు పోచ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రాకేష్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర గిరిజన అధ్యక్షుడు రాజు నాయక్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప



రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారని, అందుకే ప్రజల్లో జగనన్న అంటే ఓ విశ్వాసం... ఓ నమ్మకం.. ఓ భరోసా, ధైర్యం ఉందన్నారు. చంద్రబాబు నాయుడును ఎవరు నమ్మే పరిస్థితులు లేరని, ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయారని విమర్శించారు. ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోలో చంద్రబాబుపై నమ్మకాన్ని విశ్వాసాన్ని కోల్పోయిన బిజెపి నేతలు నరేంద్ర మోడీ ఫోటోను మేనిఫెస్టోలో పెట్టొద్దని తేల్చి చెప్పారని, దీనిని బట్టి చూస్తే సాధ్యం కానీ హామీలను చంద్రబాబు నాయుడు ప్రకటించారని అర్థమవుతుందని అన్నారు. మేనిఫెస్టోలో కూటమి పార్టీలైన అధినేతల ముగ్గురి ఫోటోలను పెట్టుకునే పరిస్థితి చంద్రబాబు నాయుడుకు లేదన్నారు. రాష్ట్ర ప్రజల్ని ఏ స్థాయిలో బాబు మరోసారి మోసం చేసేందుకు తెగబడ్డాడో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో బూటకపు హామీలను ప్రకటించిన చంద్రబాబు
నాయుడు కు తగిన గుణపాఠం ప్రజలు తమ ఓటు ద్వారా తెలియజేపాలని పిలుపునిచ్చారు. మే నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా విధులు నిర్వహించండి

**-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 01:జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం పట్టణ శివారు ప్రాంతాలలోని అయ్యలూరి మెట్ట, గాజులపల్లి మెట్ట క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం వుంటే సంబంధిత అధికారులు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద నిత్యం అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

# 8వ వార్డ్ ఉప్పరి పేట టిడిపికి చెందిన కార్యకర్తలు వైసీపీలో చేరిక.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ ఉప్పరి ఎటకు చెందిన టిడిపి కార్యకర్తలు ఎస్ఎండి రియాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగింది. మే నెల 13వ తేదీ జరుగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ముందుగా వీరందరిని వైయస్సార్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలను కప్పారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలు కేవలం 12రోజులు మాత్రమే సమయం ఉందని ఈ కొద్ది సమయంలో యువత తమ శక్తి వంచన లేకుండా వైయస్సార్ పార్టీ విజయానికి, ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై వైయస్సార్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి శిల్పా కుటుంబంలో మీరంతా సభ్యులని మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని, సమస్యలను పరిష్కరిస్తానని భరోసానిచ్చారు
ప్రధానంగా నంద్యాల ఓల్డ్ టౌన్ ప్రాంతాన్ని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రత్యర్థి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ 21 సంవత్సరాలు అధికారంలో ఉన్న కూడా నంద్యాల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని, తన హయాంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పే పరిస్థితిలో ఆయన లేరన్నారు. నేడు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా టీడీపీ నేతలు మోసపు వాగ్దానాలతో ప్రజల వద్దకు వస్తున్నారని వారి బూటకపు మాటలను నమ్మవద్దని ప్రజలను కోరారు.

# టీడీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు భారతి రెడ్డి వైసీపీలో చేరిక



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:నంద్యాల పట్టణం 24వ వార్డు సాయిబాబ నగర్ నుండి టీడీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు భారతిరెడ్డి మరియు 50 కుటుంబాలు వైఎస్సార్సీపీ నాయకుడు ఆ వార్డు ఇంచార్జి షేక్ రహంతుల్లా ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో వైసీపీలో చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా నంద్యాలలో ఎగురవేయడానికి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషిచేయాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ....వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పరిపాలన అభివృద్ధికి ఆకర్షితులైన వీరంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా నంద్యాల ప్రజలకు ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలు, నంద్యాల పట్టణ అభివృద్ధి శరవేగంగా చేపట్టారని, మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారందరు నేటి నుండి శిల్పా కుటుంబ సభ్యులని, ఎన్నికలకు కేవలం కొద్ది రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరు తమ శక్తివంచనలేకుండా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారు చిరంజీవి, ఓబులేసు, హుసేన్ రెడ్డి, మరియు 50 మంది కుటుంబ సభ్యులు ఉన్నారు

## శిరివెళ్లలో వైసీపీకి కోలుకోలేని షాక్.

-వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరికలు.

-పచ్చ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భార్గవ్ రామ్.



ఆంధ్రప్రదేశ్ శిరివెళ్ల మే 01: శిరివెళ్ల మండల కేంద్రంలో అధికార వైసీపీకి ఊహించని కోలుకోలేని దెబ్బ పడింది. వైసీపీలో చురుకైన పాత్ర పోషించి ఆ పార్టీలోని నాయకుల విజయానికి పార్టీ కార్యక్రమాల విజయవంతానికి ఎంతగానో కృషిచేసిన యువకులు నేడు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో వైసీపీకి ఊహించని షాక్ ఎదురయింది.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరి పై విసిగి వేసారిన దాదిరెడ్డి కుటుంబ సభ్యులు టిడిపిలో చేరినట్లు ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ దాదిరెడ్డి లక్ష్మమ్మ గారి కుమారులు దాదిరెడ్డి మధుసూదన్ రావు ధాదిరెడ్డి మహేష్ గారు ప్రజా సంబంధాలు కలిగి మంచి ఓటు బ్యాంకు ఉన్న నాయకులుగా గుర్తింపు పొందారు. దేవాలయ చైర్మన్ దాదిరెడ్డి తిమ్మరాయుడు ఆయన సతీమణి మాజీ ఎంపీటీసీ లచ్చుమ్మ దంపతుల కుమారులు వైసీపీలో చేరడంతో వారి అనుచరులు అభిమానులు దాదిరెడ్డి మహేష్ వెంట మరో 50 కుటుంబాలు టిడిపిలో చేరారు. శిరివెళ్ల టౌన్ వైసీపీ కి చెందిన దాది రెడ్డి మహేష్, దాది రెడ్డి మధు, దాది రెడ్డి సాయి, మడ్డి ప్రతాప్, దాది రెడ్డి మహేంద్ర, కామిని సుబ్బారాయుడు, పక్కిరయ్య, నాగరాజు, శ్రీనివాసులు, ఇమ్రాన్, సలాదిపేట ప్రతాప్, ఆచారి ఓ తరుణ్, రమేష్ వీరితో పాటు 50 కుటుంబాలు భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా రాయలసీమ బలిజ మహాసభ నంద్యాల జిల్లా యువత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న దాదిరెడ్డి మహేష్ ఇప్పుడు టిడిపిలో చేరడంతో సంచలనంగా మారింది. ఈ సందర్భంగా దాదిరెడ్డి మహేష్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ గారి సైకిల్ గుర్తు పై ఓటు వేసి వేపించి ఆమె విజయం కోసం ఒక సైనికులుగా పనిచేస్తామని అన్నారు.

చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉమ్మడి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజా సంక్షేమానికి అర్థం పడుతున్నదని అన్నారు.

శిరివెళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వైసీపీ నాయకుల ప్రమేయంతో గ్రామపంచాయతీలో జరుగుతున్నటువంటి లెక్కలేనన్ని అవినీతి అక్రమాలు ప్రజలకు వివరిస్తామని అన్నారు.

### మాదిగ ఆడ్వకేట్స్ అసోసియేషన్

## టిడిపికి సంపూర్ణ మద్దతు




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01: నంద్యాల మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ వారు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు , రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ తులసి రెడ్డి సమక్షంలో 25 మంది అడ్వకేట్స్ టిడిపిలో చేరారని వారికి ఫరూక్ గారు పార్టీ కండువా వేసి సాధారణంగా టిడిపిలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆదేశానుసారం మాదిగలంతా ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల యందు టిడిపి , జనసేన , బిజెపి ఉమ్మడి పార్టీలకు మద్దతీయమనే సారాంశము మేరకు మరియు మాదిగ జాతి అభ్యున్నతికి పాటు పడే పార్టీలుగ అనుకూలత తెల్పుతూ కూటమి గెలుపు కు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు. అందుకు గాను నంద్యాల అసెంబ్లీ మరియు లోకసభ అభ్యర్థులను గెలిపించుటకు కృషిచేయాలని మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ కూడా ఏకగ్రీవంగా ఆమోదించింది. అసోసియేషన్ సెక్రటరీ పుల్లన్న గతంలో రిజర్వేషన్ల ఫలాలు అందీ అందక పోయాయని ఇప్పుడు కేంద్రంలో బిజెపి మనకు మద్దతుగా ఉందని ఇది మనకు మంచి అవకాశమని

### బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో

### పాల్గొన్న బిజెపి జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01 : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజక వర్గంలో పోత్తుధర్మం పాటిస్తూ టిడిపి, బిజెపి, జనసేన నేతలు ఎన్నికల ప్రచారంలో దూసుకో పోతున్నారు. ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో టిడిపి, బిజెపి ఒకే వేదికపై కనిపిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. బుధవారం నంద్యాల పార్లమెంటు పరిధిలో బనగానపల్లి నియోజక వర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి తో పాటు బిజెపి జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం,బిజెపి నాయకులు పొత్తులో భాగంగా నంద్యాల పార్లమెంట్ బిజెపి కో ఆర్డినేటర్ అభిరుచి మధును బనగానపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని బిసి జనార్ధన్ రెడ్డి ఆయనను ఆహ్వానించారు. కోవెలకుంట్ల బిజెపి నేతలను పరిచయం చేశారు.

## టిడిపి జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ హిట్.

-ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా మేనిఫెస్టోని రూపొందించారు.

నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దగాపడిన ప్రతీ ఒక్కరికీ స్వాంతన ఇచ్చేలా కూటమి మ్యానిఫెస్టో ఉందని, యువతీ యువకుల కలలను సాకారం చేసేలా మ్యానిఫెస్టో రూపొందించిన ఘనత కూటమి పార్టీలకే దక్కిందని నంద్యాల లోక్ సభ టీడీపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యా లయంలో ఆమె పత్రిక ప్రకటన విడు దల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలి సంతకం మెగా డీఎస్సీపై చేయన ున్నారని, యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమే కాకుండా నిరుద్యోగులకు భృతిని కూడా అందిస్తుందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ ఉందని, 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, మ్యానిఫెస్టో ద్వారా మరోసారి చెప్పామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాయలసీమ లోని ప్రతీ ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్ ఇచ్చి సీమ ప్రజల దాహార్తి తీరుస్తామని, డ్వాక్రా అక్కచెల్లిళ్లకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు బోటు మరమ్మతులకు ఆర్థికసాయం అందించేందుకు టీడీపీ పార్టీ కట్టుబడి ఉందని,జగన్ మోహన్ రెడ్డి తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామన్నారు, ఇది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదని , జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని ఆమె ఆరోపించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను స్థాపించేందుకు రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమాను తీసుకుని వస్తున్నామని డా. బైరెడ్డి శబరి వివరించారు.

## ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమిని తరిమి కొట్టండి.

-శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి గోస్పాడు మండలం మే 01:
మాజీ సీఎం చంద్రబాబు హామీలతో దగా పడ్డ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మరోసారి ఎన్నికల్లో తరిమి కొట్టడానికి తమ విలువైన ఓటు అనే అస్త్రాలను ప్రయోగించేందుకు సిద్ధంగా ఉండాలని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, డా. రాకేష్ రెడ్డి ఆద్వర్యంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కుమారుడు పోచా జనార్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇటీవల జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరచిన పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే గత 5సంవత్సరాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేసి, ఎన్నికల్లో కూటమిని తరిమి కొట్టాలని, రాష్ట్రంలో, నంద్యాలలో వైస్సార్సీపీ జెండాను ఎగురవేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కోరారు. ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...2014 మేనిఫెస్టోలో ఏ ఒక్క హామీని చంద్రబాబు నెరవేర్చిన పాపాన పోలేదని పేర్కొన్నారు. జగనన్న మాటిస్తే నిలబెట్టుకోవడం తన నైజం అని, ఇచ్చిన మాటను తుంగలో తొక్కడం చంద్రబాబు లక్షణం అని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో, నిజాయితీతో, అవినీతికి తావులేకుండా నూటికి నూరు శాతం ప్రజలకు మేలు జరిగేలా చేయడం జగనన్న లక్షణం అని తెలిపారు. వందల కొద్ది హామీలను గుప్పించి వాటి ద్వారా ప్రజలను ఎన్నికలప్పుడు ఆకర్షించి గద్దెనెక్కి పట్టించుకోకపోవడం చంద్రబాబుకు తెలిసిన విద్య అన్నారు. విశ్వతనీయతకు మారుపేరు జగనన్న అయితే చంద్రబాబు వంచనకు పేరుగన్నారని చెప్పారు. ఇటువంటి చంద్రబాబును, కూటమి పార్టీలను రానున్న ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డిని ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# టీడీపీ మ్యానిఫెస్టో అదిరిపోయింది...

## సైకో మ్యానిఫెస్టో వెలవెలబోయింది.

-రైతులకు అండగా నిలవలేని దద్దమ్మ నాయకుడు ఎలా అవుతాడు.?
-జగన్ రెడ్డి ఫోటోను చూస్తే ప్రజలకు గొడ్డలి గుర్తుకొచ్చేలా చేస్తున్నారు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:
రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ బీజేపీ నాయకులు సిద్ధార్థ్ సింగ్ తో కూటమి మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ కూటమి మ్యానిఫెస్టో అదిరిపోయిందని .. సైకో మ్యానిఫెస్టో అడ్రస్ లేకుండా పోయిందన్నారు నాయకుడు అంటే సింహాన్ని, పులిని అని చెప్పుకోవడం కాదని .. సమర్థవంతమైన పాలనతో యువతకు ఉద్యోగాలు ఉద్యోగాలు ఇవ్వాలి కానీ గంజాయి ఇచ్చి యువత భవిష్యత్తును నాశనం చెయకూడదన్నారు నాయకుడు అంటే వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలి, అభివృద్ధి చేయాలి... కానీ పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వలేని దద్దమ్మ నాయకుడా? ప్రజా ప్రతినిధా? రానున్న ఐదేళ్లలో ఏమి చేయబోతున్నాం? ప్రజల ఆశలను ఎలా తీర్చాలి? అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని మ్యానిఫెస్టోను విడుదల చేశామన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు నొక్కే బటన్ ను ఇంటిలో ఉండి నొక్కుతూ... నేను అంతా చేసేశాను అని జగన్ చెప్పుకుంటున్నాడని తెలుగుదేశం పార్టీ హయాంలో వ్యవసాయాన్ని ఆధునీకరణ చేస్తామని . యువతకు మెగా డీఎస్సీ ఇస్తామని...మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే చేస్తానని చంద్రబాబు నాయుడు తెలియజేస్తారని . ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని. నిరుద్యో గులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి అందజేస్తామన్నారు. మన మ్యానిఫెస్టోలో ఆడపడుచులను దృష్టిలో పెట్టుకుని పథకాలు ప్రకటించా మన్నారు . మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18వేలు, 5ఏళ్లలో 90వేలు ఇచ్చే బాధ్యత నాది అని చంద్రబాబు తెలియజేశారని . జగన్ రెడ్డి అమ్మఒడి అందరికీ ఇస్తానని చెప్పి కటింగులు, ఫిటింగులు పెట్టాడని . మనం అధికారంలోకి వచ్చాక ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇచ్చి చదివిస్తానన్నారు. వాళ్లకు అండగా నిలబడతానన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని . మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మహిళలకు రక్షణగా ఉంటానన్నారు ...ఏ కష్టం వచ్చినా నాకు ఫోన్ చేయండి...మీకు అండగా నిలబడే బాధ్యత నాది. జగన్ రెడ్డి మాదిరిగా నేను రూ.10 ఇచ్చి, రూ.100 దోచేయను. గత ఐదేళ్లలో ఖర్చులు పెరిగాయి..
..ఆదాయం తగ్గిపోయిందని ..దీని నుండి బయటపడేందుకు అప్పుల్లో మునిగిపోయారని . మేం అధికారంలోకి వచ్చాక మీ ఆదాయాన్ని పెంచుతామన్నారు ఖర్చులు తగ్గిస్తానని...మీ జీవన ప్రమాణాలను పెంచుతానని హామీ ఇస్తున్నామన్నారు . సైకో మీ ఆదాయాన్ని పెంచడం లేదని మిమ్మల్ని రేట్లు పెంచి చితక్కొడుతు న్నాడని వరి పంటకు గిట్టుబాటు
ధర లేదన్నారు మేం అధికారంలోకి వచ్చాక సంపదను సృష్టిస్తానని ఆ ఆదాయాన్ని మీకు పెంచుతానన్నారు. ఆ తెలివితేటలు టీడీపీకి ఉన్నాయని పవన్ కళ్యాణ్ కు కూడా ప్రజలకు న్యాయం చేయాలనే తపన ఉందన్నారు మనకు కేంద్రం సహకారం కూడా ఉందని...2047నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ చేయాలని చూస్తున్నాడని 2047నాటికి తెలుగుజాతి అగ్ర జాతిగా ఉండాలనే ఆలోచన చేస్తున్నానని నేను పేదవాళ్ల పక్షపాతిగా ఉంటానని ...మీ కష్టాలకు పరిష్కార మార్గాలను కూడా చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.